ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 26.03.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ట్రాన్స్‌జెండర్ల హక్కుల రక్షణ సవరణ బిల్లు-2026కు పార్లమెంటు ఆమోదం తెలిపింది.

2. దేశ స్వయం సమృద్ధి, సాంకేతిక పురోగతి కోసం కీలకమైన ఖనిజాల అన్వేషణను వేగవంతం చేయాలని - కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

3. కేంద్ర జౌళి శాఖ నిన్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో జాతీయ స్థాయి సంప్రదింపుల వెబినార్ నిర్వహించింది.

4. సిక్కిం, పశ్చిమ బెంగాల్ ప్రాంతాలలో ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

-----------------------------

**RS - TRANGENDER BILL**

ట్రాన్స్‌జెండర్ల హక్కుల రక్షణ సవరణ బిల్లు-2026కు పార్లమెంటు ఆమోదం తెలిపింది. లోక్‌సభ మంగళవారం నాడు ఈ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఈ కొత్త బిల్లు ట్రాన్స్‌జెండర్ల వర్గీకరణను పునర్నిర్వచిస్తుంది. దీనిలో భాగంగా 'స్వీయ గుర్తింపు' నిబంధనను తొలగించారు. రాజ్యసభలో జరిగిన చర్చకు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ సమాధానమిస్తూ.. ట్రాన్స్ జెండర్ల సంక్షేమం పట్ల ప్రభుత్వం ఎంతో సానుభూతితో ఉందన్నారు. ఈ బిల్లులోని నిబంధనలు వారికి సాధికారతను, ఆత్మగౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లను సమాజ ప్రధాన స్రవంతిలోకి

తీసుకురావడానికి, వారిపై వివక్షను అరికట్టడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని మంత్రి వెల్లడించారు.

**NSD**

------------------------

**KISHAN REDDY - MEETING**

దేశ స్వయం సమృద్ధి, ఆర్థిక వృద్ధి, ఇంధన పరివర్తన, సాంకేతిక పురోగతి కోసం కీలకమైన ఖనిజాల అన్వేషణను వేగవంతం చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో జరిగిన జాతీయ ఖనిజ అన్వేషణ – అభివృద్ధి సంస్థ పాలకమండలి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి.... ప్రస్తుతం కొనసాగుతున్న ఖనిజ అన్వేషణ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, వీటికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని రాష్ట్రాలను ఆదేశించారు. తద్వారా అన్వేషణ నుండి వేలం ప్రక్రియ వరకు పట్టే సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఖనిజాల గుర్తింపులో సామర్థ్యాన్ని పెంచడానికి కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, డ్రోన్ ఆధారిత సర్వేలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి చెప్పారు.

**NSD**

------------------------

**WEST ASIA- DAILY BRIEF**

పశ్చిమ ఆసియాలో ఘర్షణల నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలలో ఎటువంటి పెరుగుదల లేదని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ తెలియజేశారు. పశ్చిమ ఆసియాలోని తాజా పరిణామాలపై నిన్న న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో మాట్లాడుతూ ఆమె... పీఎన్‌జీ విస్తరణ పై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని, ఈ విషయమై ఒక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందని, అన్ని రాష్ట్రాలలో పీఎన్‌జీ కనెక్షన్లకు సంబంధించిన దరఖాస్తు రుసుములు, ఆమోద సమయాలను క్రమబద్ధీకరిస్తుందని తెలిపారు. గత 25 రోజుల్లో, దాదాపు 2.5 లక్షల కొత్త కనెక్షన్లు మంజూరు చేశామని సుజాత శర్మ తెలిపారు.

**Byte- Sujata Sharma**

**NSD**

---------------------------

**MORN. ALL PARTY MEETING**

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం నిన్న న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ... విపక్ష నేతలు లేవనెత్తిన అన్ని ప్రశ్నలు, సందేహాలకు ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందని చెప్పారు. పశ్చిమాసియా సంక్షోభం విషయంలో ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రతిపక్ష పార్టీలు హామీ ఇచ్చాయని మంత్రి వెల్లడించారు

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్న తరుణంలో ఈ సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పరిస్థితుల వల్ల కీలకమైన సముద్ర రవాణా మార్గాలకు ఆటంకం ఏర్పడటమే కాకుండా.. గల్ఫ్ దేశాలలో ఉన్న భారతీయ పౌరుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

పశ్చిమాసియా పరిస్థితులపై పార్లమెంటులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం తర్వాత ఈ అఖిలపక్ష సమావేశం జరిగింది. ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా దేశాల మధ్య జరుగుతున్న ఈ యుద్ధ ప్రభావాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ఏడు ఉన్నతాధికార కమిటీలను ఏర్పాటు చేసినట్లు ప్రధానమంత్రి సభకు తెలిపారు.

ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, ఎస్. జైశంకర్, హర్‌దీప్ పూరి, కిరణ్ రిజిజుతో పాటు జేడీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా, రాజీవ్ రంజన్ సింగ్, కాంగ్రెస్ నాయకులు ముకుల్ వాస్నిక్, తారిఖ్ అన్వర్, సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్, సమాజ్ వాదీ పార్టీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్, ఇతర ప్రతిపక్ష నేతలు పాల్గొన్నారు.

**NSD**

---------------------------

**TEXTILES- SUMMIT**

ఈ ఏడాది జూన్‌లో నిర్వహించనున్న 'గ్లోబల్ మార్కెట్స్ టెక్స్ టైల్స్ సదస్సు' సన్నాహకాల్లో భాగంగా కేంద్ర జౌళి శాఖ నిన్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో జాతీయ స్థాయి సంప్రదింపుల వెబినార్‌ను నిర్వహించింది. ప్రాధాన్యత రంగాలలో అభివృద్ధిని ప్రోత్సహించడానికి కేంద్ర-రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ వెబినార్‌లో జౌళి శాఖ కార్యదర్శి నీలం షమీ రావు మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో దేశీయ జౌళి రంగం - స్థిరమైన వృద్ధిని సాధించిందని చెప్పారు. ప్రస్తుతం 40 బిలియన్ డాలర్లుగా ఉన్న వస్త్రాల ఎగుమతులను 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆమె చెప్పారు. అలాగే, ఈ ఏడాది జూలై 14 నుండి 17 వరకు జరగనున్న 'భారత్ టెక్స్ 2026' గ్లోబల్ సదస్సులో రాష్ట్రాలు పాల్గొనాలని కోరారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయి సంప్రదింపులు జరపడం, జిల్లాల వారీగా ఎగుమతి ప్రణాళికలను రూపొందించడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**NSD**

**------------------------**

**CABINET DECISIONS**

2026-27 నుండి 2035-36 వరకు పదేళ్ల కాలానికి 'ప్రాంతీయ అనుసంధాన పథకం - సవరించిన ఉడాన్' ప్రారంభానికి, అమలుకు 28 వేల 840 కోట్ల రూపాయల వ్యయంతో కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మంత్రివర్గ నిర్ణయాలను మీడియాకు తెలియజేస్తూ... ప్రాంతీయ అనుసంధానాన్ని పెంపొందించేందుకు, ప్రస్తుతం సేవలు లేని ఎయిర్‌స్ట్రిప్‌లను ఉపయోగించి 100 విమానాశ్రయాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇది టైర్-2, టైర్-3 నగరాల్లో ఆర్థిక వృద్ధి, వాణిజ్యం, పర్యాటక రంగానికి ఊతమిస్తుందని, అలాగే సామాన్య ప్రజలకు అందుబాటు ధరలలో విమాన ప్రయాణానికి తోడ్పడుతుందని ఆయన అన్నారు.

**S/B - VAISHNAV**

1,800 కోట్ల రూపాయల వ్యయంతో 'ఇమ్మిగ్రేషన్, వీసా, విదేశీయుల నమోదు, ట్రాకింగ్' పథకాన్ని ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి 2031 మార్చి వరకు ఐదేళ్లపాటు పొడిగించడానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వైష్ణవ్ చెప్పారు.

**S/B – VAISHNAV**

**NSD**

------------------------

**IMD- WEATHER**

సిక్కిం, పశ్చిమ బెంగాల్ ప్రాంతాలలో ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులు వీస్తాయని ఆ శాఖ తెలిపింది.

రాబోయే రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, పంజాబ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, సిక్కిం, విదర్భ, పశ్చిమ రాజస్థాన్ రాష్ట్రాలలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని పేర్కొంది. అలాగే, రాబోయే రెండు మూడు రోజుల పాటు కర్ణాటక, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడ, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

**NSD**

------------------------

**SUDHIR** **MP-I**

**26.03.2026**

**RS - TRANGENDER BILL**

Parliament has passed the Transgender Persons (Protection of Rights) Amendment Bill, 2026 with the Rajya Sabha approving it yesterday. Earlier, the bill was passed by the Lok Sabha on tuesday by a voice vote amid an Opposition-led walkout. The bill seeks to redefine the category of transgender, removes the provision of self-perceived gender identity and excludes several socio-cultural identities as well as transmasculine individuals from its ambit. Replying to discussion on the Bill in Rajya Sabha,

Social Justice and Empowerment Minister Dr Virendra Kumar said, government is compassionate towards the well being of the transgender community. He said, the Bill has provisions to empower the transgenders and give them dignity. The Minister said, NDA government has taken several initiatives to bring the transgenders to the mainstream and stop discrimination against them.

**(S/B DR VIRENDRA KUMAR)**

**CB/SANJEEV/SUPARNA/MAIL/0518**

**SUDHIR MP-I**
**26.03.2026**
**CABINET DECISIONS**

The Union Cabinet approved the launch and implementation of the Regional Connectivity Scheme - Modified UDAN for a period of ten years from 2026-27 to 2035-36 with a total outlay of 28,840 crore rupees. Briefing media on Cabinet decisions, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, 100 airports will be developed from unserved airstrips to boost regional connectivity. This will give boost to economic growth, trade and tourism in Tier-2 and Tier-3 cities and support affordable air travel for common citizens.

**S/B - VAISHNAV**

Mr Vaishnaw informed that the Cabinet also approved a five-year extension of the Immigration, Visa, Foreigners Registration and Tracking scheme from 1st April 2026 till March 2031, with an outlay of 1,800 crore rupees. The IVFRT platform seeks to interlink and optimize functions related to immigration, visa issuance and registration of foreigners in India. The core objective of the IVFRT is to modernize and upgrade immigration and visa services within a secure and integrated service delivery framework. It aims to facilitate legitimate travellers while strengthening national security.

**S/B - VAISHNAV**

Cabinet has also approved India's Nationally Determined Contribution for the period 2031 to 2035, enhancing the country's ambition under the UNFCCC and its Paris Agreement while reinforcing its commitment to sustainable development and climate justice. India has committed to reduce Emissions Intensity of its GDP by 47 percent by 2035 from 2005

level. The country has achieved 52.57 percent non-fossil capacity as on February 2026, successfully meeting the target five years ahead of the timeline.  <<>>

**<><>CB/Vishnu/Suparna/0454 HRS**

**SUDHIR MP-1**

**26.03.2026**

**WEST ASIA- DAILY BRIEF**

Government has said that country has the capacity of refining 26 crore tonne crude oil and urged citizens to to stop believing in rumours and avoid panic buying. Addressing an inter-ministerial briefing on recent developments in West Asia held in New Delhi yesterday, Joint Secretary, Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma clarified that there has been no increase in the rates of petrol and diesel amid rumours of petrol-diesel price hike. Talking about PNG Expansion, she said that government is focusing on it and issued a gazette notification in this regard whose main objective is to streamline application fees and approval timelines related to PNG connections across all states. she added that in the last approximately 25 days, about 2.5 lakh new connections have been provided. Additionally, around 2.2 lakh consumers have shifted from LPG to PNG.

**(Byte- Sujata Sharma)**

**<><>CB/AMAN/0539 HRS**

**SUDHIR MP-I**

**26.03.2026**

**MORN. ALL PARTY MEETING**

Government convened an All-Party Meeting on the West Asia situation at the Parliament House complex in New Delhi, last evening. Defence Minister Rajnath Singh chaired the meeting, which was attended by Home Minister Amit Shah, External Affairs Minister S. Jaishankar, Petroleum Minister Hardeep Puri, Parliamentary Affairs Minister Kiren Rijiju, JDU Working President Sanjay Jha, Rajiv Ranjan (Lalan) Singh, and other leaders.

Talking to media after the meeting, Mr. Rijiju thanked members of all parties who participated, stating that all questions and concerns raised by opposition leaders were addressed by the government. He added that all

opposition parties have assured their support for the government in the measures it takes in response to the situation.

**(S/B KIREN RIJIJU - https://x.com/ANI/status/2036800525426118970?s=20 )**

Congress leaders Mukul Wasnik and Tariq Anwar, CPI(M) MP John Brittas, Samajwadi MP Dharmendra Yadav, and other opposition leaders were also present.

The meeting comes amid escalating tensions in West Asia, which have disrupted critical maritime corridors and raised concerns about the safety of Indian nationals in Gulf countries.

The all-party meeting follows Prime Minister Narendra Modi's address to Parliament on the situation. In his statement, Prime Minister Modi said the government has constituted seven empowered groups to develop strategies on fuel, supply chains, fertilisers, and other areas to mitigate the impact of the Iran-Israel-US conflict.

<><>**CB/AKSHIT/SUPARNA/2310 HRS**

**BAIG NP-I 25.03.2026**

**TEXTILES- SUMMIT**

Union Ministry of Textiles today held a National Consultative Webinar with States and Union Territories as part of preparations for the proposed Departmental Summit on Textiles for Global Markets, scheduled in June this year. The Ministry said, the initiative follows directions of the Cabinet Secretary to strengthen Centre-State coordination in promoting growth in priority sectors. Addressing the webinar, the Secretary of Textiles Neelam Shami Rao that the sector has witnessed steady domestic growth in the recent years. She reiterated the government's vision to scale up textile and apparel exports from around 40 billion US dollars at present to 100 billion dollars by 2030. Stressing the need for close collaboration with States and UTs, the Secretary underlined the importance of a focused and outcome-oriented agenda for the upcoming Summit.

During the Webinar, States and UTs were encouraged to actively participate in Bharat Tex 2026, to be held from 14th to 17th July, as a major global platform for investment and international engagement. The Ministry said the next steps will include State-level consultations, preparation of district export action plans and further discussions to finalise

the agenda for the proposed National Conference, reaffirming its commitment to strengthening India's position in global textile markets.

**<><>ROHAN/AMAN/2137 HRS**

**SANJIO** **EP I**

**25.3.26**

**EVE. IMD- WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Sub Himalayan West Bengal and Sikkim for tomorrow. IMD said that thunderstorms accompanied by lightning and gusty winds will prevail over Chhattisgarh, Himachal Pradesh, Jammu and Kashmir and Ladakh till tomorrow. Similar weather conditions are also expected over Andhra Pradesh, Haryana, Chandigarh, Delhi, Karnataka, Punjab, Telangana, Vidarbha, West Rajasthan, West Bengal and Sikkim for the next two days. It added that thunderstorms accompanied with lightning will prevail over Karnataka, Konkan, Goa, Madhya Maharashtra, Marathwada and Parts of North East Region for the next two to three days. The Met Department has also predicted hot and humid weather conditions over Kerala, Mahe, Konkan and Goa till 27th of this month.

**<><>ISHANI/SAUMYA/2017**

**SANJIO** **EP I**

**25.3.26**

**KISHAN REDDY - MEETING**

Minister for Coal and Mines G Kishan Reddy today called for accelerated exploration of critical minerals to achieve self-reliance and strengthen India's economic growth, energy transition and technological advancement. Chairing the Governing Body meeting of the National Mineral Exploration and Development Trust in New Delhi, the Minister reviewed the Trust's performance for the financial year 2025-26 in the presence of Minister of State for the Department of Atomic Energy, Dr Jitendra Singh. Mr Reddy directed States to fast-track ongoing exploration projects, ensure quicker approvals and improve coordination to significantly reduce exploration-to-auction timelines. He stressed the need to adopt advanced technologies such as Artificial Intelligence, machine learning, drone-based surveys and modern beneficiation techniques to enhance efficiency in mineral discovery. The Minister also emphasised greater participation of startups, private exploration agencies and innovation-driven institutions to

strengthen the exploration ecosystem.

During the meeting, Dr Singh highlighted the importance of strong coordination, continuous monitoring and effective follow-up mechanisms to ensure timely execution of projects. He also called for greater integration of scientific institutions and advanced technologies into the mineral exploration value chain to accelerate outcomes.

**<><>AMAN/ISHANI/2056**